

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఉపాధి కూలీల డబ్బులు చెల్లించండి

### వీవీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య


కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

**కొందుర్గు, మే 4, (ప్రభాతవార్త) :** ఎండల్లో ఎంతో కష్టపడి ఉపాధి పనులు చేస్తున్న కూలీల కూలీ డబ్బులు సకాలంలో చెల్లించేలా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య అధికారులను కోరారు. శనివారం ఆయన మండల పరిధిలోని ఉత్తరాసిపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా నాలుగు నెలల కూలీ వేతనం రావాల్సి ఉన్నదని కూలీలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ మండల అధ్యక్షు లు బాగాళ్ల నర్సింహ్మ, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వడ్డె చంద్రయ్య, రాములమ్మ, నీలమ్మ, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ పార్లర్ కోర్సుకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

**వికారాబాద్,మే 04, ప్రభాతవార్త:** బ్యూటీ పార్లర్ కోర్సు నేర్చుకునే ఆసక్తిగల గ్రామీణ మహిళలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు శనివారం తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, చిలుకూర్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి గ్రామీణ మహిళలకు శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. మే 5 నుండి 8 వ తేది వరకు సంస్థ కార్యాలయంలో, సంస్థ సంచాలకులు రమేశ్ 8500165190, 7981951167 ద్వారా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. కోర్సులో చేరు వారి వయస్సు 19 సంవత్సరాల 45 సంవత్సరాలలోపు ఉండాలని, 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి మెమో,రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ ధ్రువ పత్రాలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్‌ల జిరాక్స్ కాపిలు సమర్పించాలని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వడం జరగుతుందని ఆయన తెలిపారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న శుభప్రద్ పటేల్

## భద్రేశ్వర జాతరలో అన్నదానం

**వికారాబాద్ జిల్లాప్రతినిధి ప్రభాతవార్త :** తాండూరులో వెలసిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఉత్సవాల్లో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు స్వయంగా శుభప్రద్ పటేల్ వడ్డించారు.ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ..భద్రేశ్వర స్వామి జాతరలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.భద్రేశ్వర స్వామి ఆశీస్సులతో తాండూరు ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు శుభప్రద్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ విజయ్ కుమార్,ఆలయ ఈవో శేఖర్ గౌడ్,ఆలయ పూర్వ చైర్మన్ బంటారం సుధాకర్,వీరశైవ సమాజ ప్రెసిడెంట్ ఆర్ బస్వారాజ్,వాలి శాంత్ కుమార్ ,జోన్నల బస్వారాజ్ విజయ కుమార్,గంజ్ అసోసియేషన్ నాయకులు రవిశంకర్ పటేల్, శంకర్,బాల్ రాజ్ గౌడ్,విశ్వనాథం,వీరశైవ యువ దళ్ ప్రెసిడెంట్ శశాంక్,చందు,శ్రావణ్,వినోద్ రామకృష్ణ,శ్రీనివాస్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ ప్రెసిడెంట్ బసంత్,వెంకట్ ,రవీందర్ శుభప్రద్ యువసేన సభ్యులు భాను,రాము, బాలు, శ్రీశైలం, సంజయ్‌గౌడ్, విజయ్, హరీష్, నరేష్‌గౌడ్, మనోహర్, రాము నాయక్,రవీందర్ రెడ్డి,స్థానికప్రజాప్రతినిధులు, పలు కులసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ క్వారీలో పడి యువకుడు మృతి

**కీసర,మే4,ప్రభాతవార్త:** క్రషర్ క్వారీలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని మహలక్ష్మీ క్రషర్ క్వారీలో నగరంలోని సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన గౌతమ్ (21) తన స్నేహితులతో సరదాగా ఈత కొడదామని వచ్చాడు.సరదాగా గౌతమ్ ఫోటోలు దిగుదామని క్రషర్ దగ్గరికి వెళ్లగా ప్రమాదవశాత్తు క్రషర్ క్వారీలో నీరు లోతైన గుంతలు ఉండటంతో నీటి మునిగి అక్కడికక్కడే మృతి చెందాడు.ఇదే క్రషర్ క్వారీలో గత కొన్ని రోజుల క్రితం యువకుడు పడి మృతి చెందాడు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## ఘనంగా శ్రీసుదర్శన నారసింహా యాగం


ఆలయంలో సుదర్శన యాగం (హోమం) చేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు

**కీసర,మే4,ప్రభాతవార్త:** శ్రీచీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయంలో షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజైన శనివారం శ్రీ సుదర్శన నారసింహ యాగం (హోమం) ఘనంగా జరిగింది.ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు బాలభోగము,స్వామి వారికి కలశ అభిషేకము,9 నుండి 12 గంటల వరకు విష్వ క్సేన పూజ పుణ్యాహవచనము,రక్షాబంధనము,అఖండ జ్యోతి స్థాపన, అంకురా ర్పణ, అగ్ని ప్రతిష్ట,మధ్యాహ్నికారాధన, మహని వేదన, శాత్తుముైె తీర్ధ ప్రసాద వినియోగము,సాయంత్రం 6 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారా యణము,సాయ మారాధన, దివ్య ప్రబంధ పారాయణము,సాయంత్రం 7.30 నిమిషాలకు యజ్ఞ పూజా కార్యక్రమాలు,నిత్య పుర్ణాహుతి, ఆరాధన, దివ్య ప్రబంధ పారాయ ణము,నివేదన, మంత్రపు ష్పం శాత్తుముైె,మంగళా శాసనము,తీర్ధ ప్రసాద గోష్టి, ఉదయం, సాయంత్రం శ్రీసుదర్శన నారసింహయాగం (హోమం) ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈసిఐ ఎల్‌లోని సోలీస్ ఐకేర్ హస్పిటల్ ఆద్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.

### స్వామి వారి సేవలో ప్రముఖులు

చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయంలో షోడశ 16వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ప్రముఖులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించి స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. సామివారిని దర్శించుకున్న వారిలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్తి పట్నం సునీత మహేందర్‌రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్,నక్క ప్రభాకర్‌గౌడ్,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి,మాజీ మంత్రి బాబుమోహన్, ఎంపిపి మల్లారపు ఇందిర,ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీనృసింహ్మాస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

### ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపిఓలకు శిక్షణ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపిఓలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. అతి నమ్మకంతో వెళ్లకుండా ఏదైనా సందేహం ఉంటే ప్రిసైడింగ్ అధికారి హ్యాండ్ బుక్ చూసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చేవెళ్లలో లోక్‌సభకు 43మంది అభ్యర్థులు పోటిలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సామాగ్రి అదనంగా ఉన్నందున సామాగ్రిని తీసుకొని వెళ్లడం మొదలుకొని తిరిగి ఈవీఎం పంపిణీ కేంద్రానికి అప్ప చెప్పేంతవరకు పోలింగ్ కేంద్రంలో పనిచేసిన సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని అందరూ మనసుపెట్టి పని చేయాలని ఆయన సూచించారు.అనంతరం మేరీ నాట్‌లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ సందర్శించారు.పోలింగ్ కేంద్రాలకు పంపించే సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణకు సూచించారు. ఓపిఓల శిక్షణలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాస రావు,మాస్టర్ ట్రైనీ వీర కాంతంలు ఉన్నారు.

### పరిగిలో..

**పరిగి, మే 4, ప్రభాతవార్త:** ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయకుండా మనసుపెట్టి పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపిఓల శిక్షణ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జల్లా కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వాసుచంద్రలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపిఓలన ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని అందరూ మనసుపెట్టి పని చేయాలని ఆయన సూచించారు. అతి నమ్మకంతో వెళ్లకుండా ఏదైనా సందేహం ఉంటే ప్రిసైడింగ్ అధికారి హ్యాండ్ బుక్ చూసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చేవెళ్ల లోకసభ 43 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రిని తీసు కుని వెళ్లడం మొదలుకొని తిరిగి ఈవీఎం పంపిణీ కేంద్రానికి అప్ప చేప్పేంతవరకు పోలింగ్ కేంద్రంలో పనిచేసిన సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పరిగి పట్టణ కేంద్రంలోని ఖేల్ ఇండియా సెంటర్‌లోని ఈవీఎంల స్ట్రాండ్ రూమ్ సందర్శించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు పంపించేందుకు సిద్ధంగా ఉంచిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ పర్యటనలో వివిధ మండలాల తహసీ ల్దార్లు ఆనందరావు తిరుపతయ్య రమాదేవి ప్రవలింగం మురళి తదితరులు ఉన్నారు.


ఓపిఓల శిక్షణ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న నారాయణరెడ్డి

# ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి

### జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వయోవృద్ధులు,దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు.మహిళ ,శిశు,వికలాంగులు, వయో వృద్ధుల, ట్రాన్స్‌జెండర్‌ల సాధికారత శాఖ,స్వీప్ సంయుక్తంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు ట్రాన్స్‌జెండర్లకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ...మే 13న జరిగే చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నిక ఉన్నందున వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు జిల్లా వ్యాప్తంగా ఓటును వినియోగించుకోవాలన్నారు.పోలింగ్ బూతుల వద్ద వీల్ చైర్స్,ర్యాంపుల సౌకర్యాలు కల్పించామని అలాగే వయోవృద్ధులకు,దివ్యాంగులకు ఓటు వేయడానికి ఉచిత రవాణా సదుపాయంతో పాటు వీరికి సహాయ నిమిత్తం వాలంటరీలను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు, వయోవృద్ధులకు పోలింగ్ బూత్‌లు వేరువేరుగా వరుసలు కల్పించామని ఆమె తెలిపారు.అవగాహన కార్యక్ర మంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి సత్తార్,షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికా రి మల్లేశం, తెలంగాణ సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు మురారి,ట్రాంజెండర్స్ జిల్లా అధ్యక్షుడు హరిజన్ రమ్య,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ బలరాం, ట్రాన్స్ జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి,బాబు,జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్, జిల్లాలోని వయోవృద్ధులు,దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు, పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## డిసిఎంలో చెలరేగిన మంటలు


డిసిఎంలో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**పూడూరు, మే 4, ప్రభాతవార్త :** బైక్‌లోడ్‌తో వెళుతున్న డిసిఎంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగిన సంఘటన శనివారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి గేట్ సమీపంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి కథనం ప్రకారం వైష్ణవి హోండాఆటో మొబాయిల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన డిసిఎం శనివారం మధ్యాహ్నం బైక్‌లోడ్‌తో తాండూరు వైష్ణవి హోండాషోరూం నుండి హైద్రాబాద్‌కు వెళుతోంది.అయితే పూడూరు మండలం కండ్లపల్లి గేట్ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు డిసిఎంలో మంటలు చెలరేగడంతో గమనించిన డ్రైవర్ చింటురమణ స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఈ మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల ఈవిఎంల కమిషనింగ్ పరిశీలన

### మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్


కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఈవిఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లయోలా అకాడమీ,జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను నిశితంగ మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ శనివారం పరిశీలించారు. అదే విధంగ కూకట్‌పల్లిలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్‌లో కొనసాగుతున్న ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ యూనిట్లులో అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్ కోసం ఈవిఎంలను అన్ని విధాలుగ సిద్దం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండ కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండ పారదర్శకంగ నిర్వహించాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు. ఈవిఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్ రోల్స్ సరిపడా ఉన్నాయా అని కలెక్టర్ గౌతమ్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, కూకట్‌పల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్, ఎంఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలన..

కూకట్‌పల్లిలోని జెఎన్‌టియు ఆడిటోరియంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ శనివారం సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్, రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిష్ట్రేషన్స్ వివరాలను రిజిష్టర్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ పద్దతిన ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆరా తీశారు. దీనిలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి మురళి, ఎంఆర్‌ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



ర్యాండమైజేషన్ పూర్తి కార్యక్రమంలో ప్రియాంక శుక్లా, కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు సంబంధించి బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, ఎన్నికల జిల్లా అధికారి,కలెక్టర్ గౌతమ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సిఇఓ ఆకాశ్‌కుమార్ శర్మ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగింది. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయటం జరిగిందన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో 232పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు 580,కంట్రోల్ యూనిట్లు 290, వివి ప్యాట్స్ 324కేటాయించటం జరిగిందని ఎన్నికల అధికారి గౌతమ్ పేర్కొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టటానికి అవగాహన మరింత అవసరం

**శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త** బాల్య వివాహాలను అరికట్టటానికి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం రావాలని మేడ్చల్ జిల్లా బాలల సంరక్షణ, సంక్షేమ కమిటీ మెంబర్ బిఎన్ రాంమోహన్ అన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో తల్లులకు, బాలికలు బాల్య వివాహాలను అరికట్టటానికి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ జిల్లా కమిటీ మెంబర్ బిఎన్ రాంమోహన్ మాట్లాడుతూ 18సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహాలు చేయటం చట్టరీత్య (2006 చట్ట ప్రకారం) నేరమని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించటం కూడ నేరమని, అందరం కలిసి బాల్య వివాహాల రహిత జిల్లాగ మారుద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లు తెలిస్తే ఫిర్యాదు చేయటానికి 1098, 112 నెంబర్లకు, లేదా పోలీసులకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. బాలల హక్కులు, వారు జీవించే హక్కులు, వారి ఎదుగుదల, సంరక్షణకు అందరు భాగస్వాములం కావాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలు పెరగాలని కోరుకుందామని అన్నారు. పదవతరగతి, ఇంటర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండ మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావచ్చని, ఎలాంటి ఆలోచనలు, వత్తిడిలకు, మానసిక మనోవేదనకు గురికావద్దని ఆయన పిల్లలకు, తల్లిదండ్రులకు సూచించారు. సోషల్ మీడియాను కూడ జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మిషన్ వాత్సల్య మార్గదర్శకాలను అమలు చేయాలని జిల్లా కమిటీ మెంబర్ బిఎన్ రాంమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కేంద్ర టీచర్ జి.కరుణ, టి.రాణి, ఎం. అనురాధ, ఎ.నర్మదా, నాయకులు ఎస్.జశ్వంత్‌రెడ్డి, తుంకి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బాలల సంరక్షణ,సంక్షేమ కమిటీ మెంబర్ బిఎన్.రాంమోహన్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేఖర్‌యాదవ్

## చలివేంద్రాల ద్వారా ప్రజలు దాహార్తిని తీర్చాలి గడ్డం శేఖర్ యాదవ్

**శంషాబాద్, మే 4, ప్రభాతవార్త:** వేసవి కాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. శంషాబాద్ మండలంలోని నర్కుడ మదనపల్లి కవేలిగూడ గ్రామాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన శనివారం ప్రారంభించారు. వేసవికాలంలో దాహంతో అలమటించే ప్రయాణికులు బాటసారుల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్కుడ తొంటఅశోక్ సెల్ మండల ప్రెసిడెంట్ గణేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ కిషన్‌నాయక్ ప్రవీణ్ కుమార్ రాకేష్ మహేష్ యాదవ్ పాండు యాదవ్ కిరణ్ సంపత్ సందీప్ వినోద్ సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు శంషాబాద్‌కు రేవంత్‌రెడ్డి రాక

**శంషాబాద్, మే 4, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్వహించే రోడ్‌షో కార్నర్ మీట్టింగ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్, మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తెలిపారు.

### ఆపదలో ఉన్నవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ఆరు రోజుల క్రితం బ్యాగరి పోచయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. వారిది నిరుపేద కుటుంబం అయినందున దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు బీస కరుణాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల ఉపాధ్యక్షుడు లాలమోని చంద్రయ్య ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం 4500 రూపాయలను పోచయ్య కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సివెంకట్‌రెడ్డి పొగుల భీమయ్య గుత్తి చంద్రయ్య గుత్తిశేఖర్ కంద నసిమ్మయ్య పోగుల నర్సింలు పబ్బతి మల్లయ్య కొమిరే లింగం సుబాన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అంతారం రాములు పొగుల అంజయ్య మంగలి రాజు పోగుల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిజెపిలో చేరిన రాయిలాపూర్ బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో కాళీ అవుతున్న బిఆర్ఎస్

**మేడ్చల్, మే 4, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో గ్రామాల వారిగా రోజురోజుకు బిజెపిలో చేరికలు పెరగడంతో బిఆర్ఎస్ పార్టీ కాలీ అవుతున్నది. గ్రామాల నుంచి మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకుంటున్నారు. మండలంలోని రాయిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ నేతలు శుక్రవారం నాయకుడు నందారెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాద్ ఆధ్వర్యంలో బిజెపి మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్ష్యంలో బిజెపిలో చేశారు. ఈ సందర్భంగా చేరిన వారికి ఈటల రాజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్‌తో పాటు పార్టీలో చేరిన గ్రామ మాజీ సర్పంచ్ బినర్సింహ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ ఎం పెంటారెడ్డి, నాయకులు ఎం రవీందర్‌రెడ్డి, ఎంహన్మంత్‌రెడ్డి, ఎంశ్రీనివాస్‌రెడ్డి, బి మల్లేష్, బిచందర్‌పాల్‌రెడ్డి, ఎం సాయిని తిన్‌రెడ్డి, ఎంయశ్వంత్‌రెడ్డి, టినవీన్ కుమార్, ఎంవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్‌రెడ్డి మృతి బాధకరం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వికాస్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, మే 4, (ప్రభాతవార్త) :** కిషన్‌నగర్ గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి కుమారుడు వికాస్‌రెడ్డి శనివారం హాజిపల్లి రోడ్డులో బైక్ ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం వికాస్ తండ్రి బుచ్చిరెడ్డిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేతికి అందివచ్చిన కొడుకు అకాలమరణం చెందడం చాలా బాధకరమైన విషయమని అన్నారు. వికాస్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుతున్నాని అన్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిషన్‌నగర్ ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొత్తూర్, మే 4, ప్రభాతవార్త :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈసంఘటన కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగూర్ రోడ్డు వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. సీఐ నరసింహారావు వివరాల ప్రకారం...నాగర్ కర్నూలు జిల్లా శ్రీపురానికి చెందిన కల్మూరు సురేష్ టైల్స్ పనిచేస్తూ కొత్తూర్‌లో జీవిస్తున్నాడు. అయితే శుక్రవారం అర్ధరాత్రి చేగూర్ ఎక్స్ రోడ్డు వద్దకు వెళ్లి రాత్రి రెండు గంటల సమయంలో తిరిగి వస్తున్నాడు. కొత్తూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

### ఎజెండాల అమలుకై పోరాటం కొనసాగించాలి

**కొడంగల్,మే 4ప్రభాతవార్త** రాజకీయ పార్టీలు వారి ఎజెండాలు అమలు చేసే దాకా పోరాటం కొనసాగించాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవచారి పేర్కొన్నారు.శనివారం ఆయన పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారుమానవ సహజ హక్కులను కాపాడుకోవా లన్నారు.రాజ్యాంగ హక్కులు,విలువల రక్షణ కోసం ఉద్యమించాలన్నారు. తెలంగాణా పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అద్వర్యంలో మే 2వ తేది నుంచి 11వ తేది వరకు ప్రజలను చైతన్యం చేసేందు కోసం ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

## తండ్రి కోసం తనయుడి ప్రచారం

### స్కాములు చేసే కాంగ్రెస్ వద్దూ..స్కీములు ఇచ్చే బీజేపీ రావాలి

### చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడి ప్రచారం



ఎన్నికల ప్రచారం మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి

**వికారాబాద్,మే 4, ప్రభాతవార్త:** చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం ధారూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అ నిత్యం ప్రజల కోసం పనిచేసే కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కోటిపల్లి ప్రాజెక్టు వద్ద బోటింగ్ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే ఇక్కడి యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పిస్తారని అన్నారు. స్కాములు చేసే కాంగ్రెస్ పార్టీ కి కాకుండా..ప్రజల సంక్షేమం కోసం స్కీములు ఇచ్చే బీజేపీ ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం కుక్కింద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీరప్ప, మహేష్ వారి అనుచరులు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానందరెడ్డి, సీనియర్ నాయకులు పాండు గౌడ్, అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు యాష్కి శిరీష, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మాధవి, మంజుల జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, రామకృష్ణారెడ్డి, అనిల్ గౌడ్, మణికంఠ రెడ్డి, రాఘవేందర్ గౌడ్ తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన తాజా మాజీ సర్పంచ్ రమేష్‌గౌడ్

**నందిగామ,మే 4 ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్‌మీద షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఎనుగొండ రమేష్‌గౌడ్ మాజీ ఉపసర్పంచ్ సుజాత చంద్రశేఖర్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు కల్వకోలు శేఖర్ గౌడ్ నవపేట్ శ్రీనివాస్ గౌడ్ కేశవులులతోపాటు సుమారు 10 మంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఇన్ మంజుల తులసిరామ్ చౌహాన్ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరిసింహులు ఎంటిసి దేపల్లె కుమారస్వామిగౌడ్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ శ్రీనునాయక్ గబ్రుచౌహాన్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## కళాకారులను సన్మానించిన ఎన్ఆర్ఐ హరిప్రసాద్



మాస్టర్ మహేష్‌చారికి తబలాను అందిస్తున్న ఎన్ఆర్ఐ హరిప్రసాద్

**కొడంగల్,మే 4ప్రభాతవార్త** కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు.శుక్రవారం రాత్రి పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో పట్టణానికి చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు నరహరి వశిష్ట మూడవ వర్ధంతిని పురస్కరించుకొని భక్తి గీతాలు, సంగీత కార్యక్రమాలను నిర్వహించారు.పట్టణానికి చెందిన వివిధ ఆలయాల భజన మండలి సభ్యులతో పాటు అధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు, తాండూర్ పోట్లీ మహరాజ్ సంస్థాన్ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నరహరి వశిష్ట జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీహరి వశిష్ట, మురహరి వశిష్ట,ఎన్ఆర్ఐ కె.హరిప్రసాద్ వశిష్ట,అభిలాష్‌రెడ్డి,భవాని కృష్ణలు కళాకారులను ఘనంగా సన్మానించారు.పట్టణానికి చెందిన కళాకారుడు మహేష్‌చారికి నరహరి వశిష్ట కుటుంబసభ్యులు రూ.25వేల విలువ కలిగిన తబలాను బహుకరించచారు.హజరైన 70 మంది కళాకారులకు ప్రముఖ పుణ్యక్షేత్రం పండరీపూర్ నుంచి తీసుకువచ్చిన తాళాలను అందజేశారు. పట్టణానికి చెందిన వివిధ ఆలయాల భజన మండలి సభ్యులు నందారం శ్రీనివాస్,పాతకొట్ల గోపాల్,అక్కి శ్రీనివాసామూర్తి, రఘుమాస్టర్, డిడిఎన్ఎస్ జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ,ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు డాక్టర్ హీరాలాల్,కొత్తూర్ పాండురంగయ్య, తుకారాం, బత్తుల మొగులయ్య,బాకారం సాయిలు,తాండూర్ పోట్లీ మహరాజ్ సంస్థాన్ సభ్యులు భజన మండలి మాస్టర్లు హిందూర్ రాములు,శేఖర్,మనోజ్, సాయన్న,నిహాల్,స్థానిక నాయకులు మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్,కుర్వ ఎల్లప్ప,తలారి బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ నీరు వృధా ..



గవ్వలపల్లిలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**చిన్నశంకరంపేట,మే4,ప్రభాతవార్త:** త్రాగు నిరు రావటం లేదని ఇటీవలే చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనివాసులు మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ఖాళీ బిందేలతో నిరసన వ్యక్తం చేసి వారం రోజులు గడవక ముందే మండలంలోని గవ్వలపల్లి వద్ద మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి పెద్ద ఎత్తును నీరు వృధాగా పోతున్నాయి. ఉన్నతాధికారులు మిషన్ భగీరథ, గ్రామ ప్రత్యేక అధికారులతో సమీక్షా నిర్వహించి గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారు కరువయ్యారు. నీటి వృధాను అరికట్టాలని, అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయమై వార్త ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయినిఖీలాను వివరణ కోరగా పరిశీలించి వెంటనే చర్యలను తీసుకుంటామని తెలిపారు.

### కొడంగల్ బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్టీసీ చీఫ్ ఇంజనీర్

**కొడంగల్,మే 4ప్రభాతవార్త** కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసీ ఇంజనీరింగ్ విభాగం చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు.శనివారం ఆయనతో పాటు ఇంజనీరింగ్ విభాగం బృంధం సభ్యులు రమణమూర్తి,బీఆర్ సింగ్ తదితరులు ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆర్టీసీ బస్టాండ్‌లో మూత్రశాలలను పెంచడంతో పాటు బస్టాండ్‌లో వసతులను మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.కాగా గతనెల 24న టీఎస్‌ఆర్టీసీ హైద్రాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ తనిఖీ చేయడంతో పాటు ఆయన పరిశీలనకు వచ్చిన విషయాలను వివిధ విభాగాల అధికారులను ఆదేశించినట్లు సమాచారం.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తంనాయక్ ఆదేశాలతో ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులు కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు.



ఘట్‌కేసర్‌లో వ్యాపారి నుంచి స్వాధీనం చేసుకున్న నగదు

## వాహన తనిఖీలో రూ.5 లక్షలు స్వాధీనం

**ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించి రూ.5 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఘట్‌కేసర్ పట్టణంలోని పెట్రోల్‌బంకు వద్ద పోలీసులు వాహన తనిఖీ జరిపారు. ఇద్దరు వ్యక్తులు బేలనొకారు (టిఎస్10యుసి-1573)లో వెళ్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేశారు. క్రిష్ణా ట్రేడర్స్ వ్యాపారి పెద్ది శ్రీనివాస్ (52) కారులో రూ.5లక్షలు తరలిస్తుండగా పట్టుకొని ప్రశ్నించగా ఏలాంటి ఆధారాలు చూపకపోవడంతో పంచనామా నిర్వహించి నగదును సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న నగదును మేడ్చల్ జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి పంపించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

### సీమ ఆంజనేయస్వామి ఆలయంలో అఖండ హరినామ సప్త



సీమ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్త దృశ్యం

**సిర్గాపూర్, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని చాప్టా(కె) గ్రామ శివారులో ఉజలంపాడ్ శివారులో శ్రీ సీమ హనుమార్ ఆలయంలో అఖండ హరినామ సప్త మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన శనివారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ జ్ఞానేశ్వర్‌రెడ్డి మహారాజ్ సేవ కార్యక్రమం నిర్వహించారు. హిందూ ధర్మలో ఉన్న వార్కారి సంప్రదాయం, దిన దిన అభివృద్ధి చెందేట్లుప్రతి వార్కారి సాంప్రదాయంలో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అవుటి సంజీవులు, కిమ్యా నాయక్, సీతారాం తండా వాసులు, హరినామ భక్తులు జ్ఞానేశ్వర్‌రెడ్డిని ఘనగా సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు.

## కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



విలేకరులతో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

**నర్సాపూర్ మే, 4. ప్రభాతవార్త :** నర్సాపూర్‌లో ఈనెల 7 న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బారీ భహిరంగ సభ ఏర్పాట్లను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు.ఈ బారీ భహిరంగ సభకు జాతీయ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరవుతున్నందున బారీ ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ ఏర్పాట్లను మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవులరాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదనరెడ్డి, రవిందర్‌రెడ్డి లతో కలిసి భహిరంగ సభా స్థళిని పరిశీలించారు.అనంతనం హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే స్థలం ను కూడ పరిశీలించారు. ఈమేరకు సభ నిర్వాహకులకు పలు సూచ నలు సలహాలనుఇవ్వడం జరిగింది నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలపట్ల యువత అవగాహన పెంచుకోవాలి

**కేశంపేట, మే 4, ప్రభాతవార్త:** యువత క్రమశిక్షణ అలవర్చుకుని విద్యతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని టిఆర్ఎస్ నాయకులు మేఘావత్ జయసింగ్ అన్నారు. కేశం పేట మండల నిర్దవెళ్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్యామ్ రావు తండాలో ఎస్‌పిఎల్ ప్రీమియర్1 లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఐదు రోజులుగా కొనసాగిన ఈ క్రికెట్ పోటీలలో ఐదు జట్లు పాల్గొన్నాయి. మురళీ బహద్దూర్ వెంకటేష్ నితిన్ సురేష్‌లు క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు. పోటాపోటీగా కొనసాగిన ఫైనల్ మ్యాచ్‌లో ముంబై జట్టు విజేతగా నిలువగా ఆర్‌సిబి జట్టు రన్నర్ అప్‌తో సరిపెట్టుకుంది. బెస్ట్ బ్యాటర్‌గా మేఘవత్ రవీందర్ ఎంపికయ్యారు. నగదు బహుమతితోపాటు మెమోంటోలను అందజేశారు. ఈకార యక్రమంలో మూడావత్‌రమేష్ బీచ్య భాస్కర్ రంగా తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకు గండి పెడుతున్న నాయకుడు

### నావంద్గి పెద్ద చెరువు పూడిక కర్ణాటకకు తరలింపు రూ.1500 నుండి 2వేల వరకు అమ్ముతున్న వైనం అధికార పార్టీ నాయకుల అక్రమాలు



నావంద్గి పెద్ద చెరువులో నుంచి ఒండ్రు మట్టిని తీస్తున్న దృశ్యం

**బషీరాబాద్,మే 4,ప్రభాతవార్త:** నావంద్గీ పెద్ద చెరువులో పూడిక తవ్వకాలకు మిషన్ కాకతీయ పథకం పేరుతో అనుమతులు పొందిన 16 మంది అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. చెరువు పూడికను తవ్వి తమ పంట పొలాల్లో వేసుకుంటామని అనుమతులు తీసుకున్న 16 మంది. నిబంధనలకు విరుద్ధంగా పూడికను తవ్వి కర్ణాటకకు తరలిస్తున్నట్లు సమాచారం.అధికార పార్టీకి చెందిన నాయకులు చెరువు పూడికను 2వేల వరకు ఒక ట్రాక్టర్ చొప్పున పూడికను అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారని పలువురు పేర్కొన్నారు.ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమా లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**రైతులకు నష్టం** చెరువు పూడికను తూము భాగంలో తవ్వకుండా చెరువు మధ్యలో తవ్వుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. చెరువు మధ్యలో పూడిక తీయటంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతందని తెలిపారు.రైతుల క్షేమం కోసం కాకుండా మత్స్యకారుల ప్రయోజనం కోసం కొంతమంది నాయకులు చెరువులో పూడిక తవ్వకాలు చేపట్టినట్లు తెలిసింది.పూడికతవ్వకాలకు అయ్యే ఖర్చులన్ని మత్స్యకారుడే భరిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.



ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

**కల్కచర్ల, మే4,ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తయారు చేసినా రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని కుల్కచర్ల ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాములు బొమ్మరెడ్డిపల్లి నుంచి కుల్కచర్ల మండల కేంద్రానికి తన సొంత ట్రాక్టర్లో ఫిల్టర్ ఇసుక తీసుకువస్తుండగా గస్తీ కాసిన పోలీసులు ఆధారాలు చూపమని అడిగారు. ట్రాక్టర్ యజమాని ఎలాంటి అనుమతుల పత్రాలు చూపకపోవడంతో ఇసుకతో నిండిన ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తయారు చేయడం రవాణా చేయడం నేరమని అతిక్రమించిన వారు శిక్షార్హులని ఆయన తెలిపారు. ఇసుకను తీసుకెళ్లేవారు సంబంధిత ఆధికారులచేత తప్పనిసరిగా అనుమతి పొందిన ధ్రువపత్రాలు ఉంచుకోవాలని లేదంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సామాజిక మాధ్యమ వేదికగా కెసిఆర్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కడ్తాల్,మే 04 ప్రభాతవార్త :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై సామాజిక మాధ్యమ వేదికగా అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్యనేతలు ఆకతాయిలను హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి రోడ్‌షో కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మార్గమధ్యలో శ్రీశైలం ప్రధాన రహదారిని అనుసరించి ఉన్న విటాయిపల్లి గ్రామ సమీపాన గల ఛాయ్ దునియా దగ్గర ప్రచార వాహనంలో లెమన్ టీ సేవిస్తున్న సందర్భంలో కొందరు ఆ సన్నివేశాన్ని చిత్రీకించి సామాజిక మాధ్యమాలలో మద్యం సేవిస్తున్నాడని మా అధినాయకుడి పై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం బిఆర్ఎస్ శ్రేణుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నందున సామాజిక మాధ్యమ వేదికగా అధినాయకులు కెసిఆర్‌పై అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడ్తాల్ పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటిసి దశరథ్‌నాయక్, మాజీ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి, కల్వకుర్తి, తలకొండపల్లి, ఆమన్‌గల్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌గౌడ్, శంకర్ యాదవ్, అర్జున్‌రావు, తలకొండపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, కల్వకుర్తి వైస్ ఎంపిపి గోవర్ధన్ గుప్తా, మాజీ సర్పంచ్‌లు సోనా శ్రీను నాయక్, శంకర్ నాయక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సిడి తాండ గ్రామపంచాయతీని సందర్శించిన వైస్ ఎంపిపి



సిడి తండా గ్రామపంచాయతీ వద్ద ధ్వంసమైన గేటు దిమ్మెను పరిశీలిస్తున్న వైస్ ఎంపిపి మంజుల తులసిరాం చౌహాన్

**నందిగామ,మే 4 ప్రభాతవార్త :** నందిగామ మండలం చాకలిదానిగుట్ట తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రధాన గేటును ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ధ్వంసమైన ప్రధాన గేటు దిమ్మెను శనివారం మండల వైస్ ఎంపిపి ఎం మంజుల తులసిరాంచౌహాన్ పరిశీలించారు. జరిగిన ఘటనపై ఆమె కారోబార్ శ్రీనివాస్‌ను ఆరా తీశారు. పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంవల్లే ఘటన చోటుచేసుకుందని పంచాయతీ కారోబార్ వైస్ ఎంపిపి ముందు ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనలో ధ్వంసమైన ప్రహరీ దిమ్మెను నిర్మించాలని పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇంటాంటి ఘటన లు పునరావృతమైతే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కనిపించని ఎన్నికల హడావిడి

**ఆదిభట్ల మే4,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బరిలోకి దిగుతున్న పార్టీల ప్రచారాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఎన్నికల ప్రచార పర్వానికి వారం రోజుల గడువు మాత్రమే ఉండడంతో ప్రచారంలో ఎలాంటి హడావిడి కనిపించడం లేదు.ఈనెల 13న పోలింగ్ జరగకుండా రెండు రోజుల ముందుగా మే 11 సాయంత్రానికి ప్రచారాలు తెరపడనుంది.పోలింగ్ తేది సమీపిస్తుండడంతో పార్టీల అధినేతలు పెద్దలు సుడిగాలి పర్యటనలు చేసూనత ప్రచారాన్ని హోరు ఎత్తిస్తున్నారు.కానీ మునుపటి ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రచారాలు చేయడం తక్కువేనని ప్రజలు పేరొంటున్నారు.మరోవైపు పెరుగుతున్న ఉష్ణోగ్రత్తల వల్ల సభలు కార్యక్రమాలకు ఇబ్బందిగా మారాయని అభ్యర్థులు వాపోతున్నారు.ఈ అత్యధిక ఉష్ణోగ్రత వల్ల అనుకునన స్థాయిలో ప్రచార షెడ్యూల్ పూర్తి చేయలేకపోతున్నామని దీనివల్ల ఎన్నికలకు ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

### భువనగిరి పార్లమెంట్ విషయానికి వస్తే...

భువనగిరి పార్లమెంట్ స్థానం కోసం మొత్తం 61 నామినేషన్ దాఖలు చేయగా 10 నామినేషన్ దాఖలు తిర్కసరణకు గురయ్యాయి. ప్రస్తుతం 51మంది బరిలో ఉన్నారు.ఇక ప్రధాన పార్టీలు బిజెపి కాంగ్రెస్,బీఆర్ఎస్ మధ్య పోటి ఏర్పడినుంది.ఈ ప్రధానన పార్టీ ప్రచారాలకు కూడా ప్రధాన నగరాలలో మండలాల్లో నియోజకవర్గాలలోనే నిర్వహించడం జరిగింది. దీంతో గ్రామాలలో ప్రచారాలకు సమయం కేటాయించపోవడం గమనించాల్సిన విషయం.అయితే అభ్యర్థులు ఎక్కువగా సోషల్ మీడియా పై ఆధారపడడం గమనార్హం.భువనగిరి గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే దీమా వ్యక్తం చేస్తున్నా లోలోపల భయంగానే ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, మే 04,(ప్రభాతవార్త):** చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని సుదర్శన్ పక్షన్‌హాల్‌లో ఆదివారం ఉదయం చేనేత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చేనేత కుల భాందవులు తప్పని సరిత హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఫ్రీజ్ డబ్బులు బాధితులకు అందేలా చూడాలి

**-న్యాయమూర్తికి సూచించిన జిల్లా ఎస్పి**



న్యాయమూర్తి భవాని చంద్రని మర్యాద పూర్వకంగా కలుసుకున్న జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, మే 4, ప్రభాతవార్త:**
సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన డబ్బులను వెంటనే బాధితులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి భవాని చంద్రను కోరారు. శనివారం సంగారెడ్డిలో న్యాయమూర్తి కార్యాలయానికి జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి చేరుకుని న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి భవాని చంద్ర మాట్లాడుతూ రానున్న జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసకుని అధిక మొత్తంలో కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్పి సూచించారు. ఎస్పి వెంట డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ సత్యనారాయణలు ఉన్నారు.

## హనుమాన్ ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్ టౌన్, మే 4, ప్రభాతవార్త:**
పట్టణంలోని 7, 15 వార్డులు, నెహ్రూ నగర్ కాలనీల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ భారీ మెజార్టీలో పార్లమెంట్ మెట్లు ఎక్కేలా ఆశీర్వదించాలని పార్టీ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆమిర్ పరశురాం, పట్టణ అధ్యక్షులు నగేష్ గుప్తా, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బాసిత్, కౌన్సిలర్లు పుటాల విఠల్, సయనయద్ ముజామిల్, కో-ఆప్షన్ సభ్యులు ఉబేద్, లైక్, గోపాల్, దుర్గయ్య, నర్సింలు, శ్రీకాంత్, సతీష్, మచందర్, అంబదాస్, గుండన్న తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు



బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ఖండువాలు కప్పి స్వాగతం పలుకుతున్న మాజీ ఎంపి సురేశ్‌శెట్కార్

**న్యాల్‌కల్, మే 4, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని చీకూర్తి, రత్నాపూర్, మల్గి, కాకిజనవాడ, వడ్డి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో (100 మంది) శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని చీకూర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలకు మాజీ ఎంపి, కాంగ్రెస్ ఎంపి అభ్యరి సురేశ్‌కుమార్ శెట్కార్ కాంగ్రెస్ ఖండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిఎస్ ఎఫ్‌డిస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మహ్మద్ గౌసొద్దిన్, మహ్మద్ రఫియొద్దిన్, అజాం పటేల్, జనార్ధన్‌రెడ్డి, మున్ను పటేల్, రాజేష్, రాజప్ప, వడ్డ రవికుమార్, రామకృష్ణరెడ్డి, అనిల్‌రెడ్డి, రాములు, మునీరుద్దీన్, అజీమ్ మక్సుద్ అలీ షా, ముస్తఫా,అంజి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా శ్రావణ్



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మే 4, ప్రభాతవార్త :**
రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన శనగొండ శ్రావణ్‌ను నియమించినట్లు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శివసేనారెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణశాఖ మంత్రి ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనాయణ, రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, పడాల రాహుల్, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి సెల్‌ఫోన్‌ను అందిస్తున్న ఎస్సై దామోదర్

**చేర్యాల,మే 4,ప్రభాతవార్త**
సిఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి చేర్యాల ఎస్సై దామోదర్ శనివారం అందించారు. చేర్యాల పట్టణానికి చెందిన భూమిగారి శివకుమార్ తన సమ్‌సాంగ్ సెల్‌ఫోన్‌ను తేది:27-04-2024 నాడు పోగొట్టుకోగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వెబ్‌సైట్లో ఫోన్‌కు సంబంధించిన ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. దీంతో ఫోన్ దొరికిన వ్యక్తి దాంట్లో సిమ్‌కార్డు వేసుకోవడంతో సంబంధిత వెబ్‌సైట్లో అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. అతని నుండి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం అందించి ఎస్సై శనివారం బాధితుడికి అందించారు.

# బిజెపిలో చేరిన చెన్నరెడ్డిపల్లి గ్రామస్తులు

**నర్సాపూర్ మే, 4. ప్రభాతవార్త :**
నర్సాపూర్ మండల పరిధిలోని చెన్నరెడ్డిపల్లి (ఆద్మాపూర్) గ్రామస్తులు పలువురు బిజెపి పార్టీలో చేరారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బిజెపి మండల అద్యక్షులు నీలి నాగేశ్ ల అధ్వర్యంలో చెన్నరెడ్డిపల్లి (ఆద్మాపూర్) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామానికి చెందిన జరుకుల శ్రీనివాస్, దేవసోత్ శ్రీనివాస్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బిజెపి మండల అద్యక్షులు నీలి నాగేశ్ ల సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశ ప్రధాని నరేంద్రమోడి అధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బిజెపి మండల అద్యక్షులు నీలి నాగేశ్‌లతో పాటు పట్టణ అద్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల ప్రదాన కార్యదర్శి సంజీవ్‌రెడ్డి, నాగేశ్‌గౌడ్, హన్మంతాపూర్ ఆంజనేయులు, దుర్గేశ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ తదితరులు

## భూత్ స్థాయి కార్యకర్తలకు శిక్షణ



నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భూత్ స్థాయి కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్ మే, 4. ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సి న పద్దతుల పై భూత్ స్థాయి కార్యకర్తలుకు అవగాహన కల్పించేందుకు గాను కాంగ్రెస్ పార్టీ భూత్ స్థాయి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైనర్ సంతోష్ హాజరవ్వగా కాగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, లు హాజరయ్యారు. ఈభూత్ స్థాయి కార్యకర్తల శిక్షణకు ట్రైనర్‌గా సంతోష్ వ్యవవహరించారు. ఈసందర్భంగా ట్రైనర్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో భూత్ స్తాయి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈమేరకు బూత్ స్థాయి కార్యకర్తలు ఈ ఎనిక్రల్లో అనుసరించాల్సి న పద్దతులను పై వారికి దిశానిర్ధేశం చేశారు. ట్రైనర్ సంతోష్ భూత్ స్తాయి కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి లతో పాటు భూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, మే 4 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలను శనివారం పట్టణంలోని లక్ష్మణ్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య వెల్దండి నిత్యానందరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఓర్పు, ఉదత్తత, సంయమనం, మంచి ఆలోచన విధానం ఉండాలని, మనిషిని మనిషిగా గుర్తించాలని, ధర్మంతో మెలగాలని వివరించారు. లక్ష్యం అనేది ఏర్పర్చుకున్నప్పుడే మనిషి తప్పు చేయడని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి మాట్లాడుతూ విద్యార్థినిలు కళాశాలలో గొప్ప ఉత్తీర్ణత శాతం సాధించారని, దీనికి కళాశాల అధ్యాపకుల కృషి ఎంతో ఉందని అభివర్ణించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చి తోటి స్నేహితులతో సంబంధాలు కలిగి ఉండాలని, కళాశాల ఉత్తీర్ణత పెంచి గౌరవాన్ని కాపాడాలని కోరారు. రిటైర్డు ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని, మన విజ్ఞానాన్ని పాజిటీవ్‌గా ఉపయోగించాలని అన్నారు. ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని వివరించారు. కాగా వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినిలకు సిపిడిసి సభ్యులు పరమేశ్వరచారి, మధుసూదన్, లక్ష్మణ్, డాక్టర్ శైలజ తదితరులు గోల్డ్ మెడల్స్‌ను అందజేయడం జరిగింది.

## 17 నుంచి మెథడిస్ట్ క్రైస్తవ జాతర ఉత్సవాలు

**-జాతర కరపత్రం ఆవిష్కరణ**



అల్లీపూర్‌లో జారత కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డిఎస్ జాన్ వెస్లీ

**జహీరాబాద్, మే 4, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తారీఖు నుంచి అల్లీపూరన మెథడిస్ట్ క్రైస్తవ జాతర ఉత్సవాలు 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డిస్ జాన్ వెస్లీ, లే లీడర్లు డాక్టరన సరేన్ జాన్, రెవరెండ్ రవికుమార్‌లు తెలిపారు. శనివారం అల్లిపూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బిషప్ డానియల్ ఆవా డానియల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులతో పాటు క్రైస్తవ మత పెద్దలు లే లీడర్లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో అనంత నవిన్ కుమార్, రాష్ట్ర లే లీడర్ ఇమ్మానియేల్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు తరలిన కాంగ్రెస్ నేతలు



రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు తరలివెళ్లిన కాంగ్రెస్ ఆయకులు

**జహీరాబాద్, మే 4, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగాన్ని రక్షించాలంటూ హైద్రాబాద్‌లో మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎస్సీ నాయకులు పెద్ద సంఖ్యలో శనివారం తరలివెళ్లారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయనున్న నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దీక్ష చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ నాయకులు కే భీమయ్య, న్యాయవాది గోపాల్ తదితరులు ఉన్నారు.

## బైక్ మెకానిక్‌కు రూ.10వేల జరిమానా



బైక్ మెకానిక్‌కు మొక్కను అందజేస్తున్న మున్సిపల్ అధికారులు

**గజ్వేల్, మే 4 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని ఒక బైక్ మెకానిక్ షాపు యజమాని తన షాపు ముందు ఉన్న చెట్టు వద్ద మంట పెట్టడంతో చెట్టు మొదలు కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు శనివారం బైక్ మెకానిక్‌కు రూ.10వేల జరిమానా విధించడంతో పాటు ఆ ప్రాంతంలో మరో మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**జగదేవ్‌పూర్, మే 4 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన కందుకూరి వెంకటేష్ రోడ్డు ప్రమాదం మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య, సీనియర్ నాయకులు దయానందరెడ్డి, కోటయ్య, శ్రీరామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమేష్ యాదవ్



తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ఉమేష్‌యాదవ్

**గజ్వేల్ టౌన్, మే 4 (ప్రభాతవార్త):**
జాతీయ బిసి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమేష్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రాష్ట్రంలో బిసి కుల గణనకు ఏర్పాట్లు చేయడం సంతోషకర విషయం అన్నారు. అదేవిధంగా బిసి కులగణనకు ఏర్పాట్లు చేయడం, వాటికి నిధులు మంజూరు చేయడం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. అన్ని పార్టీలు అగ్రవర్ణాల గురించి ఆలోచిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ బిసిల గురించి ఆలోచించి ఎలాంటి రాజకీయ వారసత్వంలేని ఒక పేదింటి బిసి బిడ్డ నీలం మధుకు మెదక్ ఎంపి టికెట్ కేటాయించడంతో తాను కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని అన్నారు.

## ఆసుపత్రిని పరిశీలించిన డిసిహెచ్ఎస్



కరస్‌గుత్తిలో ఆసుపత్రిని పరిశీలిస్తున్న డిసిహెచ్ఎస్ సంగారెడ్డి

**నాగల్‌గిద్ద, మే 4, ప్రభాతవార్త:**
మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిసిహెచ్ఎస్ సంగారెడ్డి పరిశీలించారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసున్నారు. ఆసుపత్రికి చేరుకున్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ అనురాధ, డాక్టర ఏప్న, పార్మసిస్ట్ గిరి, సూపర్‌వైజర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**సిర్గాపూర్, మే 4, ప్రభాతవార్త:**
మండలంలోని చీమల్ పాడ్‌లో కొనసాగుతున్న శ్రీ మల్లన్నస్వామి జాతర ఉత్సవాల్లో శనివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జాతర ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి, ఎంపిపి మహిపాల్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, ఎంపిపి ఉపాధ్యక్షులు మాధవరావు పాటిల్, గ్రామ మాజీ సర్పంచ్ బసిరెడ్డి, నాయకులు బసవరాజ్, సంతోష్, నాగిశెట్టి తదతరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్

**నాగల్‌గిద్ద, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొందిగామ గ్రామ మాజీ సర్పంచ్ శంకరమ్మ రాజప్ప శనివారంభారతీయ జనతా పార్టీలో చేరారు. జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్‌కు బిబి పాటిల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు నాగిశెట్టి పాటిల్, గంగారం, మల్లికార్జున్, మహేష్, నగేష్, సంతోష్ పాల్గొన్నారు.



బిజెపిలో చేరుతున్న మాజీ సర్పంచ్

## అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన



అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, మే 4 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ టీచర్ ప్రశాంత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని, ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బీట్‌రూట్ తీసుకుంటే రక్తహీనత ఉన్న వారికి మంచిదన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు నీల, సుజాత, ఆశా వర్కర్ భాగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు

**నర్సాపూర్ మే, 4. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణానికి చెందిన నాగరాజుగౌడ్ తన తల్లిదండ్రులైన కమలమ్మ వెంకటస్వామిగౌడ్ లజ్ఞాపకార్థం నర్సాపూర్ బసాండ్ ప్రాంతంలోఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,.ఈ మేరకు ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా ఈఅంబలి కేంద్రాన్ని ప్రారంబించారు. నర్సాపూర్ పట్టణంలో జరిగే ప్రతి సంత రోజున ఈ అంబలి కేంద్రం నిర్వహించబడుతుందని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు సంతరోజు నర్సాపూర్‌నకు వస్తుంటారు ఈ మేరకు వారు ఎండవేడిమికి తట్టుకోలేక పోతారని వారికి సేద తీర్చడానికి ఈ ఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు నాగరాజుగౌడ్ తెలిపారు. ఈమేరకుఈ ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముక్తాపూర్ బిఆర్ఎస్ నేతలు



ముక్తాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

**నాగల్‌గిద్ద, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని ముక్టాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలకు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్‌లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, నాయకులు హన్మంతరావు పాటిల్, గుండేరావు, విఠల్‌రావు, అంజిరెడ్డి, సంజీవ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 4 (ప్రభాతవార్త):**
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన కోనమైన ఎల్లయ్య అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబసభ్యులకు రూ.4వేల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నర్సింలు, కృష్ణ, ప్రభాకర్ ఉన్నారు.

## తల్లిదండ్రులకు కడుపుకోత కలిగించవద్దు : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మే 4 (ప్రభాతవార్త):** యువతీ, యువకులు ఏ సమస్య ఉన్నా కుటుంబ సభ్యులకు చెప్పి పరిష్కరించుకోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడి తల్లిదండ్రులకు కడుపుకోత కలిగించవద్దని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన రాయల మౌనిక(20) ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ప్రతాప్‌రెడ్డి వెంట గ్రామ మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## నేటి దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయండి


**-బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్**



విలేకరులతో మాట్లాడుతన్న బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్

**మెదక్ మున్సిపాలిటీ, మే4 ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్‌లో ఈ నెల 5వ తేదీన సాయంత్రం 5.00 గంటలకు నిర్వహించే మెదక్ పార్లమెంట్ స్థాయి దళితన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లార్ (కర్ణాటక) ఎంపీ మునిస్వామి, పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కొప్పు భాషాలు విచ్చేస్తున్నారని తెలిపారు. కావున దళితులు, దళిత మేధావులు, దళిత నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జి మంకిడి స్వామి, మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు యాదగిరి, దళిత మోర్చా నాయకులు వరప్రసాద్, సురేష్, నత్తి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా వడదెబ్బ నివారణ క్యాంపులు



వడ దెబ్బ నిరవాణ మందు పంపిణీ చేస్తున్న దృశ్యం

**సిద్ధిపేట అర్బన్, మే 4, ప్రభాతవార్త :**
అలయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ చకిలం బాలచంద్రం అధ్వర్యంలో స్నేహ క్లబ్, ఝూన్సీక్లబ్ నిర్వహణలో శనివారం వడదెబ్బ నివారణ మెగా క్యాంపు నిర్వహించారు. గాంధీ చౌరస్తా, వెంకటేశ్వర స్వామి దేదాలయం అవరణ, పాత బస్టాండు ప్రాంతంలో హోమియోపతి సంబంధించిన వడదెబ్బ నివారణ చుక్కల మందు పంపిణీ చేశారు. సుమారు 2 వేల మందికి పైగా వడదెబ్బ నివారణ చుక్కల మందు వేశారు. అలాగే భారత్‌నగర్, శుభోదయ స్కూల్ వద్ద మజ్జిగ వితరణ కేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. సేవ కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో స్నేహ క్లబ్ అధ్యక్షులు సూర్యం, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అత్మ రాములు, సౌత్ మల్టిపుల్ పిఆర్‌ఓ ఫాస్ట్ గవర్నర్ సోమ వనజ, వైస్ గవర్నర్లు సోమ శివకుమార్, జడ్‌సి మద్ది మల్లేశం, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.